News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :215 | ఖమ్మం | శుక్రవారం, సెప్టెంబర్ 20, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# నేడు కేబినెట్ భేటీ

- హైడ్రాకు ఆర్డినెన్స్..శాఖల నుంచి అధికారుల డిప్యుటేషన్!
- హెల్త్ ప్రొఫైల్, రేషన్ కార్డుల పంపిణీ విధివిధానాలపై చర్చ
- వర్సిటీలకు చాకలి ఐలమ్మ, సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు
- ఎస్ఎల్ బీసీ అంచనాల పెంపునకూ ఆమోదం!

హైదరాబాద్, : హైడ్రాకు చట్టబద్ధత కల్పించేదానిపై అర్డినెన్స్ ఇవ్వాలా? లేక అధికారాల బదలా యింపు చేయాడమా? లేదా రెండింటిని అమలు చేయాలా? అనేదానిపై శుక్రవారం జరగనున్న రాష్ట్ర కేబినేట్‌భేటీలో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. సీఎం రేవంత్ అధ్యక్షతన సెక్రటేరియేట్‌లో సాయం త్రం 4 గంటలకు మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో హైడ్రా నోటీసులు, కూల్చివేతలు, అధికారలతో పాటు చట్టబద్ధత కల్పించే అంశంపై చర్చించనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ముసాయిదా కూడా సిద్ధం చేసినట్టు తెలిసింది. అయితే, హైడ్రాకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రభుత్వానికి న్యాయ శాఖ నివేదించిం ది. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్, పంచాయతీరాజ్ శాఖ, జీహె చ్ఎంసీలకు సంబంధించి ఆయా డిపార్ట్‌మెంట్లలో చెరువులు, కుంటల పరిరక్షణకు, ప్రభుత్వ భూముల రక్షణకు అమలవుతున్న

వివరాలు 2లో..

# స్కిల్ వర్సిటీకి 100 కోట్లు..
# 150 ఎకరాల భూమి

- వర్సిటీ నిర్వహణకు నిధులివ్వాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- దసరా తర్వాత నుంచి కోర్సులు ప్రారంభించాలని నిర్ణయం
- వర్సిటీని ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నామని వెల్లడి
- స్పోర్ట్స్ వర్సిటీకి 200 ఎకరాలు కేటాయిస్తామని ప్రకటన
- స్కిల్ వర్సిటీ బోర్డు, పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ



హైదరాబాద్, : స్కిల్ యూనివర్సిటీకి 150 ఎకరాల భూమి, రూ.100 కోట్లు కేటాయించినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వర్సిటీ నిర్వహణకు పారిశ్రామికవేత్తలు సహకారం అందించాలని కోరారు. "స్కిల్ యూనివర్సిటీలో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలి. వర్సిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు నిధులివ్వాలి. యువతకు నైపుణ్యాలు నేర్పించి, ఉపాధి కల్పించేందుకు తమవంతు సహకారం అందించాలి" అని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి పారిశ్రామి కవేత్తలు ముందుకురావాలని కోరారు. ఆ భవనాలకు ఆయా కంపెనీల లేదా దాతల పేర్లను పెట్టాలని అధికారులకు సూచించారు. తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో గురువారం సెక్రటేరియెట్‌లో సీఎం సమావేశమయ్యారు. ఇందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, స్కిల్ వర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కో చైర్మన్ శ్రీని రాజు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

**ఇక స్పోర్ట్స్ వర్సిటీపై దృష్టి..**

స్కిల్ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ బాధ్యతను వర్సిటీ బోర్డుకు

వివరాలు 2లో..

## అక్టోబరు 2 నుంచి రేషన్‌కార్డులకు దరఖాస్తులు
### సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు జారీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కొత్త కార్డుల కోసం అక్టోబరు 2 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. రేషన్‌కార్డుల జారీకి విధివిధానాలపై మంత్రులు

వివరాలు 2లో..

## జానీ మాస్టర్‌ను గోవాలో అరెస్ట్ చేశాం
### వెల్లడించిన పోలీసులు


- జానీ మాస్టర్‌ను గోవా కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడి
- పీటీ వారెంట్‌పై హైదరాబాద్‌కు తరలించినట్లు వెల్లడి
- ఫోక్సోకేసుతో పాటు రేప్ కేసు నమోదు చేశామన్న పోలీసులు



వివరాలు 2లో..

## కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో హైడ్రా

- ఏర్పాటుపై సర్కారుకు మున్సిపల్ శాఖ ప్రపోజల్స్
- చెరువుల రక్షణకు సీసీ కెమెరాలు, ఫెన్సింగ్, సర్వేపై సూచనలు
- టాస్క్‌ఫోర్స్ కమిటీలు బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు
- సీసీ కెమెరాలు ఎస్పీ, సీపీ ఆఫీసులకు అటాచ్



చెరువులు, నాలాల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా లాంటి వ్యవస్థ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఏర్పాటు చేసే అవకాశాలు కనపడు తున్నాయి. ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్ మెంట్(ఎంఏయూడీ) తాజాగా ప్రతిపాదనలు పంపింది. రాష్ట్రంలో 144 మున్సిపాలిటీలు,

వివరాలు 2లో..

# తిరుపతి లడ్డూలనూ అపవిత్రం చేశారు

- నాణ్యత లేని, అపవిత్రమైన సరకులు వాడారు
- తితిదే పరీక్షలు చేయిస్తే నిజమేనని తేలింది
- బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ

'తిరుపతి హిందువులకు ఎంతో పవిత్ర స్థలం. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి భక్తులకు ఓ నమ్మకం, ఓ విశ్వాసం. అలాంటి తిరుమలలో వైకాపా ప్రభుత్వంలో అపవిత్రంగా లడ్డూలు తయారు చేశారు. లడ్డూలో వినియోగించిన ముడిసరకులు నాణ్యమైనవి వాడకపోవడం ఒక ఎత్తు.. అపవిత్రమైనవి వాడటం మరో ఎత్తు. తితిదే పరీక్షలు చేయించగా ఈ విషయం నిర్ధారణయింది. ఇలాంటి దుర్మార్గులను ఏం చేయాలో అర్థం కావడం లేదు. ఈ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయి'

వివరాలు 2లో..



## దమ్ముంటే తిరుపతికి వచ్చి ప్రమాణం చేయాలి
### వైవీ సుబ్బారెడ్డికి నారా లోకేశ్ సవాల్

- తీవ్ర రూపు దాల్చిన తిరుమల లడ్డూ వ్యవహారం
- చంద్రబాబు ఆరోపణలను ఖండించిన వైవీ సుబ్బారెడ్డి
- వైవీ అహంకార ధోరణితో మాట్లాడుతున్నారన్న నారా లోకేశ్
- రెడ్ బుక్ చూస్తే వైసీపీ నేతలు హడలిపోతున్నారని వెల్లడి



వివరాలు 2లో..

## నందిగం సురేశ్ కు మరో 14 రోజుల రిమాండ్ పొడిగింపు



- టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో మాజీ ఎంపీ నందిగం అరెస్ట్
- ఇటీవల రెండ్రోజుల కస్టడీకి అప్పగించిన కోర్టు
- కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
- అక్టోబరు 3 వరకు రిమాండ్ విధించిన న్యాయస్థానం

వివరాలు 2లో..

# అక్టోబర్ 2 నుంచి దసరా సెలవులు

### దసరా సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

అక్టోబర్ 12న దసరా పండుగ
అక్టోబర్ 2 నుంచి 10వ తేదీ వరకు బతుకమ్మ పండుగ
అక్టోబర్ 2 నుంచి 14వ తేదీ వరకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం



తెలంగాణలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి 14 వరకు స్కూళ్లకు దసరా సెలవులు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 12న దసరా పండుగ ఉంది. 15వ తేదీ నుంచి యథావిధిగా పాఠశాలలు తెరుచుకుం టాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.దసరా పర్వదినానికి

వివరాలు 2లో..

# వైఎస్ కుటుంబం కదా అని ఇన్ని రోజులు భరించాను

### వైసీపీకి వరుస దెబ్బలు
### ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న సీనియర్ నేతలు
### జనసేనలో బాలినేని చేరికకు రంగం సిద్ధం

జగన్ నాయకత్వంలోని వైసీపీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు ఎదుర్కొన్న వైసీపీ... ఇప్పుడు కీలక నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండడంతో మరింత డీలాపడే పరిస్థితి ముంగిట నిలిచింది. తాజాగా, బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. ఆయన జనసేన పార్టీలో చేరుతున్నారు. ఈ సాయంత్రం ఆయన జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో భేటీ అయ్యారు. పార్టీలో చేరికపై చర్చించారు.

వివరాలు 2లో..



## తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ, వైసీపీ నీచ రాజకీయాలు

- తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం
- లడ్డూ తయారీకి జంతువుల నూనెలు వాడారన్న సీఎం చంద్రబాబు
- చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల
- సీఎం వ్యాఖ్యలు తిరుమల పవిత్రత, ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయన్న షర్మిల
- తక్షణమే ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరిపించాలని షర్మిల డిమాండ్

వివరాలు 2లో..



# స్కిల్ వర్సిటీకి 100 కోట్లు.. 150 ఎకరాల భూమి

- మొదటి పేజి తరువాయి

అప్పగిస్తున్నామని చెప్పారు. వీలైనంత త్వరగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామని, ఇక వర్సిటీ బాధ్యతలను బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నామని తెలిపారు. ఈ రంగంలో అనుభవంతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉన్న ఆనంద్ మహీంద్రా.. స్కిల్ వర్సిటీకి బ్రాండ్ ఇమేజీ తీసుకొస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇక తమ ప్రభుత్వం ఇప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని చెప్పారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ వర్సిటీని నెలకొల్పి, 2028 ఒలింపిక్స్ లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని తెలిపారు. ఈ రెండు యూనివర్సిటీల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. "రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదు. రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ లో వెయ్యి కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు ఆర్థిక సహకారానికి మించి, ఆశించినంత చొరవ ప్రదర్శించాలి. ఈ వర్సిటీల్లో తగిన భాగస్వామ్యం, బాధ్యతలు పంచుకోవాలి" అని కోరారు.

**స్కిల్స్ తోనే ఉపాధి..**

ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది ఉద్యోగం ఇప్పించండంటూ తన వద్దకు వస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏటేటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని.. కానీ అందరూ ఉద్యోగాలు సాధించలేకపోతున్నారని చెప్పారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు సరిపడా మానవ వనరులు కూడా లేవని పేర్కొన్నారు. ఈ అంతరాన్ని తొలగించేందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు ఆలోచన చేశామన్నారు. అందరికీ సరిపడా ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవని.. వివిధ రంగాలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే యువత ఉపాధికి ఢోకా ఉండదని చెప్పారు. కాగా, స్కిల్ వర్సిటీకి సంబంధించిన కీలక అంశాలను పారిశ్రామికవేత్తలకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. "మా ప్రభుత్వం హైదరాబాద్ ను ప్రపంచానికి గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నది. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతున్నది. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు.

**వచ్చే నెలలో కోర్సులు ప్రారంభం..**

ఈ ఏడాది నుంచే కోర్సులు ప్రారంభించాలని స్కిల్ వర్సిటీ బోర్డు నిర్ణయించింది. దసరా తర్వాత కోర్సులను ప్రారంభించనున్నట్టు సూచనప్రాయంగా వెల్లడించింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్ సీఐ)లో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. ముందుగా హెల్త్ కేర్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. ఈ కోర్సుల నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, అల్కార్గో, ప్రొకనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది. సమావేశంలో బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీశ్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు కోడలు నారా బ్రాహ్మణి, అధికారులు పాల్గొన్నారు.

# నేడు కేబినెట్ భేటీ

- మొదటి పేజి తరువాయి

చట్టాలను సవరించాలని సూచన వచ్చింది. ఆయా చట్టాలలో ప్రత్యేకంగా ఒక అధికారికి బాధ్యత అప్పగించేలా సవరణ చేసి.. వారిని హైడ్రాకు డిప్యూటేషన్ చేయనున్నట్లు తెలిసింది. ఇలా అధికారాలను పూర్తిగా హైడ్రాలో డిప్యూటేషన్‌లో పనిచేస్తున్న ఆయా శాఖల అధికారులకు ఇవ్వనున్నారు. దీంతో నోటీసులు జారీ, కూల్చివేతలు పర్యవేక్షణ వంటివి కంప్లీట్ చేసేలా న్యాయ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదన చేసింది. అయితే చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు భారీ పెనాల్టీలు వేయడంతో పాటు జైలు శిక్షలు వంటివి కూడా అమలు చేయాలనుకుంటున్నది. దీనికోసం ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ఇవ్వాలనే ప్రతిపా దన కూడా ప్రభుత్వానికి వచ్చింది. అధికారాల బదలాయింపు చేయడంతో పాటు ఆర్డినెన్స్ కూడా ఇస్తారని సెక్రటేరియేట్ వర్గాలు వెల్లడించాయి.

**రైతు భరోసాపై చర్చ**

తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు, మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెడుతూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తీసు కోనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహ నమూనాపై చర్చించనున్నారు. ఇందుకోసం ఒక కమిటీ వేయాలని అనుకుంటున్నారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో రేషన్ కార్డులు, హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణీ విధివిధానాలపై చర్చించనున్నారు. రూ. 2 లక్షల రుణాల మాఫీపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు సరికాదని.. మాఫీ చేసిన మొత్తంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు.

ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను దెబ్బతీశాయి. ఆ వరదల వల్ల జరిగిన నష్టాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడానికి, సహాయం కోరుతూ కేబినేట్ తీర్మానం చేయనున్నారు. కొత్తగా మరో 200 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు కేబినెట్‌లో ఆమోదం తీసుకోనున్నారు. పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏడాదికి ఎకరాకు రూ. 15 వేలు ఇచ్చే దానిపై రైతుభరోసాకు సంబంధించి కేబినేట్‌లో చర్చించే అవకాశం ఉన్నది. ఎస్ఎల్ బీసీ అంచనాలు దాదాపు రూ. 4300ల కోట్లకు పెంచడంపై కూడా మంత్రివర్గ ఆమోదం తీసుకోనున్నట్లు తెలిసింది. స్థానికతపై ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో జీవో నం. 33పైనా కూడా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉన్నది. ఇటీవల బీసీ కులగణనపై హైకోర్టు తీర్పు ఇవ్వడం.. కొత్త బీసీ కమిషన్ కొలువు తీరడంతో రిజర్వేషన్ల ఖరారుకు కులగణనపై ఎలా ముందుకు వెళ్లాలనే దానిపైనా కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఫోర్త్ సిటీకి సంబంధించి కూడా కేబినేట్‌లో చర్చించనున్నారు.

# దమ్ముంటే తిరుపతికి వచ్చి ప్రమాణం చేయాలి

తిరుమల లడ్డూ వ్యవహారం క్రమంగా తీవ్రరూపం దాల్చుతోంది. గత ప్రభుత్వ హయాంలో వెంకటేశ్వరస్వామి లడ్డూలో జంతువుల కొవ్వు వాడారని సీఎం చంద్రబాబు ఆరోపించడం, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆ వ్యాఖ్యలను ఖండించడం తెలిసిందే. కుటుంబంతో సహా వచ్చి ప్రమాణం చేస్తానని, చంద్రబాబు కూడా వచ్చి ప్రమాణం చేయాలన్నారు. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు.

వైవీ సుబ్బారెడ్డికి దమ్ముంటే తిరుపతికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. నేను తిరుపతిలోనే ఉన్నా... వైవీ వస్తారా? అని అడిగారు. నాటి వైసీపీ ప్రభుత్వం సామాన్య భక్తులను స్వామివారికి దూరం చేసిందని విమర్శించారు. ధరలను విపరీతంగా పెంచేసిందని ఆరోపించారు. ధరలు పెంచితే ఏమవుతుందని నాడు వైవీ అహంకార ధోరణితో మాట్లాడారని మండిపడ్డారు. పింక్ డైమండ్ ను కూడా రాజకీయం చేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వాళ్లు ఇవాళ నా రెడ్ బుక్ చూస్తే భయపడుతున్నారు అని వ్యాఖ్యానించారు. రేణిగుంట విమానాశ్రయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

"అన్న ప్రసాదంలో నాణ్యత లేదు, తిరుమల లడ్డూ సైజుతో పాటు నాణ్యత కూడా తగ్గిపోయింది. నేను చంద్రగిరిలో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఆ ఏడుకొండల వైపు చూసి జగన్ కు చెప్పాను... మీరు ఆ ఏడుకొండల జోలికి వెళ్లొద్దు... సర్వనాశనం అయిపోతారని చెప్పాను. కానీ వినలేదు. తిరుమలలో కనీవినీ ఎరుగని అవినీతి చేశారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారు" అని వివరించారు.

# వైఎస్ కుటుంబం కదా అని ఇన్ని రోజులు భరించాను

- మొదటి పేజి తరువాయి

పవన్ ఆయనకు మనస్ఫూర్తిగా స్వాగతం పలికినట్టు తెలుస్తోంది. పవన్ తో భేటీకి ముందు బాలినేని మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నాయకత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైఎస్ కుటుంబం కదా అని ఇన్ని రోజులు భరించానని వెల్లడించారు. పార్టీ కోసం ఎన్ని త్యాగాలు చేసినా జగన్ గుర్తించలేదని, కనీసం తన గురించి జగన్ ఒక్క సభలో కూడా మాట్లాడలేదని ఆరోపించారు. కానీ పరిచయం లేకపోయినప్పటికీ పవన్ కల్యాణ్ తన గురించి రెండు, మూడు సార్లు మంచిగా మాట్లాడారని బాలినేని వివరించారు. పార్టీలో తాను ఎదుర్కొన్న పరిస్థితుల పట్ల ఏడ్చిన రోజులు ఉన్నాయని, ఇప్పుడు కన్నీళ్లు కూడా ఇంకిపోయాయని తీవ్ర భావోద్వేగంతో చెప్పారు. తానెప్పుడూ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడేవాడ్నని, అదే తనకు ప్రతికూలంగా మారిందని అన్నారు. ప్రజల సమస్యల గురించి చెబితే జగన్ కు నచ్చేది కాదని, ఓడినా కానీ జగన్ లో మార్పులేదని విమర్శించారు.

ఇక, తాను జగన్ ను బ్లాక్ మెయిల్ చేసినట్టు కొన్ని యూట్యూబ్ చానళ్లు రాశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ను నమ్మి తాను ఆస్తులు పోగొట్టుకున్నానని బాలినేని వెల్లడించారు. గతంలో తనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా, వైసీపీని వీడలేదని తెలిపారు. ఇప్పుడు జనసేన పార్టీలోకి వెళుతోంది అధికారం కోసం కాదని స్పష్టం చేశారు.

తనకు పదవులు ముఖ్యం కాదని, ఆత్మాభిమానం ముఖ్యమని బాలినేని ఉద్ఘాటించారు. గతంలో మంత్రి పదవినే వదులుకున్నానని వెల్లడించారు. తాను ఎలాంటి షరతులు విధించకుండా జనసేన పార్టీలో చేరుతున్నానని, పవన్ ఏం చెబితే అది చేస్తానని చెప్పుకొచ్చారు. ఒంగోలులో భారీ సభ ఏర్పాటు చేసి, జనసేన కండువా కప్పుకుంటానని వెల్లడించారు.

ఇక, పవన్ తో భేటీ అనంతరం బాలినేని సోషల్ మీడియాలో తన ప్రొఫైల్ పిక్ కూడా మార్చేశారు. పవన్ కు తాను శాలువా కప్పిన ఫొటోను ప్రొఫైల్ పిక్ గా పెట్టుకున్నారు.

# అక్టోబరు 2 నుంచి రేషన్‌కార్డులకు దరఖాస్తులు

- మొదటి పేజి తరువాయి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహలతో కలిసి ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. కార్డుల జారీకి పటిష్ఠ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్‌కార్డులు ఇవ్వాలని తెలిపారు. రేషన్‌కార్డుల విధివిధానాలు, డిజిటల్ కార్డుల విషయమై మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, సీఎం కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, సంగీత సత్యనారాయణ, మాణిక్‌రాజ్, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ పాల్గొన్నారు.

# కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో హైడ్రా

- మొదటి పేజి తరువాయి

14 కార్పొరేషన్లు ఉండగా వాటి పరిధిలో వేల సంఖ్యలో చెరువులు ఉన్నాయి. వాస్తవానికి వీటి విస్తీర్ణం వందల ఎకరాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం చాలా వరకు కుంచించుకుపోయాయి. దీంతో చెరువుల రక్షణకు ప్రస్తుతం నామమాత్రంగా ఉన్న టాస్క్‌ఫోర్స్ కమిటీలను బలోపేతం చేయడానికి పలు సూచనలు చేసినట్లు తెలుస్తున్నది. ఈ కమిటీలకు అదనంగా అధికారాలు అప్పగించాలని ప్రపోజల్స్ లో అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో జిల్లాల్లో చెరువుల రక్షణకు టాస్క్ ఫోర్స్ కమిటీలు అమల్లో ఉన్నాయి. ఈ కమిటీలో పోలీసు శాఖను కూడా చేర్చాలని సిఫార్సు చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. చెరువుల కబ్జాల నుంచి కాపాడటానికి, పోలీసు సెక్యూరిటీ మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు వారి సాయం తీసుకోవాలని సూచించింది. ఆయా కార్పొరేషన్ల పేర్లతో హైడ్రా తరహా వ్యవస్థలకు పేర్లు పెట్టనున్నట్టు అధికార వర్గాల సమాచారం.

**అడిషనల్ కలెక్టర్లకు బాధ్యత ఇవ్వాలి**

జిల్లాల్లో టాస్క్ ఫోర్స్ కమిటీలు బలోపేతం చేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకోవాలని అధికారులు ప్రభుత్వానికి సూచించారు. ఇందులో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, జియో ట్యాగింగ్, సర్వే చేసి చెరువు మొత్తం విస్తీర్ణం ఎంత, ప్రస్తుతం ఎంత ఉంది తేల్చాలని, కబ్జాలు చేసిన వారిపై చర్యలు తీసుకొని వాటిని కూల్చివేయాలని మున్సిపల్ ఆఫీసర్లు చేసిన సిఫార్సుల్లో ఉన్నాయి. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లా కేంద్రాల్లో చెరువుల సర్వేలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా సిబ్బంది కొరత, ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోకపోవటంతో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదని మున్సిపల్ శాఖకు చెందిన ఓ అధికారి పేర్కొన్నారు.

# స్వర్ణ ఆంధ్రా - 2047 సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు అందజేయాలి

- 100 రోజులు, వార్షిక, ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతి శాఖ నివేదిక రూపొందించాలి
- వ్యవసాయ అనుబంధ, పర్యటక, పరిశ్రమల, విద్య వైద్య, ఇతర శాఖలు 2047 లక్ష్య సాధన పై దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి, సెప్టెంబర్ 19, :** స్వర్ణ ఆంధ్రా - 2047 లక్ష్య సాధనకు అనుగుణంగా జిల్లా స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని మండల, మునిసిపల్ స్థాయి లో ఆచరణ సాధ్యం చేసేలా కార్యాచరణ ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరభ్ కుమార్ ప్రసాద్ అమరావతి నుండి జిల్లా కలెక్టరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టర్ వీడియో కాన్ఫరెన్ససమావేశ మందిరం నుంచి కలెక్టరు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ముగింపు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులతో మాట్లాడుతూ, వికసిత భారత్ నేపథ్యంలో రాష్ట్రంలో స్వర్ణ ఆంధ్రా - 2047 లక్ష్య సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు సెప్టెంబరు నెలాఖరుకి అందజేయాల్సి ఉంటుందన్నారు. అదే క్రమంలో జిల్లా స్థాయి లో సమీకృతం చేసి నివేదిక అక్టోబర్ 15 లోగా అందజేయాల్సి ఉంటుందన్నారు. స్వర్ణ ఆంధ్ర - 2047 విజన్ పర్యవేక్షణ మరియు అమలు విధానంలో ఐదేళ్ళ దీర్ఘకాలిక వ్యూహం అమలు చేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. ఆమేరకు రాష్ట్ర స్థాయిలో నవంబర్ ఒకటవ తేదీన రాష్ట్ర స్థాయిలో ప్రారంభించనున్నట్లు తెలిపారు, ఆ క్రమంలో రానున్న ఐదేళ్ళు కాలంలో 2024 నుంచి 2029 వరకూ ఒక విజన్ తో కూడిన నివేదిక అందచేయాలని పేర్కొన్నారు, జిల్లాలోని ప్రతీ ఒక్క డిపార్ట్మెంట్ వికసిత 2047 లక్ష్య సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య విధానం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యాలు సాధన విషయంలో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ప్రతిపాదనలు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఉదాహరణ గా వ్యవసాయ, హార్టికల్చర్, ఉద్యానవన రంగాల్లో ప్రస్తుతం దిగుబడులు, రానున్న రోజుల్లో అంతర్ సాగు విధానం , అధిక ఆదాయం, ప్రకృతి సాగు విస్తీర్ణం పెంపు, ఖర్చుల నియంత్రణా విధానంలో మార్పు తీసుకొని రావడం వంటి అంశాలను పొందుపరచాల్సి ఉందన్నారు. అదే విధంగా వైద్య సేవలు, పరీక్షలు, నియంత్రణా విధానం, పరీక్షలు పెంపు, మెరుగైన చికిత్స విధానాలు, ప్రవేటు రంగం లో పొందుతున్న చికిత్సా విధానాలు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పన, పరిశ్రమలకి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, గ్రోత్ ఇంజన్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, గుర్తింపు పొందిన ప్రాజెక్టులు వారీగా సమగ్ర వివరాలు అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 నుంచి దసరా సెలవులు

- మొదటి పేజి తరువాయి

ముందు తెలంగాణలో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగ ఉంటుంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మ పండుగతో ప్రారంభమై, దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. దసరాకు రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మ పండుగ ఉంటుంది.

# జానీ మాస్టర్‌ను గోవాలో అరెస్ట్ చేశాం

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను గోవాలో అరెస్ట్ చేశామని ఎస్వోటీ పోలీసులు వెల్లడించారు. జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేసి గోవా కోర్టులో హాజరుపరిచామని, పీటీ వారెంట్‌పై ఆయనను తరలించామన్నారు. రేపు ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపరుస్తామని వెల్లడించారు. అతనిపై పోక్సో కేసుతో పాటు రేప్ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. బాధితురాలి స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డ్ చేసినట్లు తెలిపారు.

**ఫిర్యాదులో ఏముందంటే?**

జానీ మాస్టర్‌పై ఫిర్యాదు చేసిన యువతి ఫిర్యాదులో వివిధ అంశాలు పేర్కొంది. తనకు 2017లో జానీ మాస్టర్ పరిచయం అయ్యాడని, 2019లో అతని గ్రూప్‌లో అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేరానని తెలిపింది. ఓ సినిమా చిత్రీకరణ కోసం ముంబైకి వెళ్లినప్పుడు అక్కడ హోటల్లో తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని పేర్కొంది. ఈ విషయం ఎవరికైనా చెబితే గ్రూప్ నుంచి తొలగిస్తానని, తనను దాటి వెళితే పరిశ్రమలో పని చేయలేవని బెదిరించాడని తెలిపింది.

ఆ తర్వాత తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. షూటింగ్ సమయంలో వ్యానిటీ వ్యాన్‌లో తన పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడని తెలిపింది. ఓసారి అతని కోరికను తీర్చనందుకు తన జుత్తును పట్టుకొని అద్దానికి కొట్టాడని ఫిర్యాదులో పేర్కొంది. అతని వేధింపులు భరించలేక అతని బృందం నుంచి బయటకు వచ్చానని తెలిపింది. కానీ తనను సొంతంగా పని చేసుకోనివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రాకుండా ఇబ్బంది పెట్టాడని తెలిపింది.

# తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ, వైసీపీ నీచ రాజకీయాలు

తిరుమల శ్రీవెంకటేశ్వరుడి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం నడుస్తోంది. ఈ పవిత్రమైన లడ్డూ ప్రసాదం తయారీకి జంతువుల నూనెలు వాడారని స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేయడం కలకలం రేపింది. పవిత్రమైన తిరుమల ఆలయంపై అలాంటి వ్యాఖ్యలు చేయడం పట్ల ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీసింది. కాగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఖండించారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని ఆమె హితవు పలికారు. ఈ మేరకు తిరుమల లడ్డూపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై వైఎస్ షర్మిల 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. తిరుమలను అపవిత్రం చేస్తూ, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీడీపీ, వైసీపీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. సీఎం హోదాలో లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రత, ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం వేంకటేశ్వరుడికే మచ్చ తెచ్చేలా ఉన్నాయని తెలిపారు.

చంద్రబాబు చేసిన ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే... భావోద్వేగం మీద రాజకీయం చేసే ఉద్దేశమే లేకుంటే.. నెయ్యికి బదులు జంతువుల నూనెలు నిజంగా వాడి ఉంటే... తక్షణమే ఉన్నత స్థాయి కమిటీ వేయాలని షర్మిల డిమాండ్ చేశారు. అలాగే సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు. మహా పాపానికి.. ఘోర అపచారానికి పాల్పడిన నీచులెవరో తేల్చండని ఆమె సవాల్ విసిరారు. చంద్రబాబు తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉండాలని, నిజాలు నిగ్గు తేల్చాలని షర్మిల డిమాండ్ చేశారు.

# నందిగం సురేశ్ కు మరో 14 రోజుల రిమాండ్ పొడిగింపు

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఇటీవలే నందిగం సురేశ్ ను న్యాయస్థానం రెండ్రోజుల పోలీస్ కస్టడీకి అప్పగించింది. కస్టడీ ముగియడంతో అతడిని పోలీసులు తాజాగా కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నందిగం సురేశ్ కు మరో 14 రోజుల రిమాండ్ విధించింది. అక్టోబరు 3 వరకు నందిగం రిమాండ్ కొనసాగనుంది. ప్రస్తుతం ఆయన గుంటూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

**మహిళ మృతి కేసు నిందితుల జాబితాలో నందిగం పేరు!**

కాగా, 2021లో తుళ్లూరు మండలం వెలగపూడిలో మరియమ్మ అనే మహిళ మృతి చెందగా, ఈ కేసులోని నిందితుల జాబితాలో పోలీసులు నందిగం సురేశ్ పేరును కూడా చేర్చారు. ఈ కేసులో నందిగం సురేశ్ ను అరెస్ట్ చేసేందుకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ పోలీసులు మంగళగిరి కోర్టులో పీటీ వారెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన న్యాయస్థానం... ముందు ఈ కేసులో నందిగం సురేశ్ పాత్ర ఏమిటో స్పష్టం చేయాలని పోలీసులను ఆదేశించింది.

# తిరుపతి లడ్డూలనూ అపవిత్రం చేశారు

- మొదటి పేజి తరువాయి

అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమలలో ఇప్పటికే ఈ విషయంలో మార్పులు చేశామన్నారు. లడ్డూ తయారీలో నాణ్యమైన నెయ్యి వాడుతున్నామని.. దీంతో లడ్డూ నాణ్యత మెరుగుపడిందని చెప్పారు. దీన్ని మరింత మెరుగుపరుస్తామని, తిరుపతిని ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. తిరుపతిలో అనేక అపవిత్ర కార్యక్రమాలు చేశారని, ఇంటి వద్ద తిరుపతి సెట్ వేసుకున్నారని, వేంకటేశ్వరస్వామిని పెళ్లిళ్లకు పేరంటాలకు తిప్పారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కార్యక్రమాలకు వేంకటేశ్వరస్వామిని వాడుకోవడం సరికాదన్నారు. వెలగపూడి సచివాలయం వెలుపల అన్న క్యాంటీన్‌ను గురువారం రాత్రి ఆయన ప్రారంభించి, మాట్లాడారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా పై వ్యాఖ్యలు చేశారు.

**వంద రోజుల్లో వెయ్యి అడుగులు వేశాం**

'వంద రోజుల పాలనలో వెయ్యి అడుగులు ముందుకు వేశాం. ఈరోజు 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. దీంతో మొత్తం 175 క్యాంటీన్లు అయ్యాయి. గతంలో ఉన్న మొత్తం 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలనేది ఉద్దేశం. రోజుకు మొత్తం రూ. 15తో మూడు పూటలా పేదలకు నాణ్యమైన పోషకాహారం అందించడమే దీని ఉద్దేశం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం. సంక్షేమం, అభివృద్ధితో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. దాతల నుంచి విరాళాలు తీసుకుంటున్నాం. ప్రజల్లో సేవాభావం పెంచాలనే ఉద్దేశంతోనే ఇలా విరాళాలను అన్న క్యాంటీన్లకు అనుసంధానం చేస్తున్నాం. వరదల్లో మంత్రులు, ఐఏఎస్ అధికారులు, మీడియా కూడా బురద అని, వరద అని కూడా చూడకుండా పని చేశారు. ప్రతిపక్ష వైకాపా నాయకులు మాత్రం వరదల్లోనూ రాజకీయాలు చేశారు. ఈ వరదల్లో ప్రజల నుంచి రూ. 350 కోట్ల విరాళాలు వచ్చాయి. నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఇలాంటి స్పందన చూడలేదు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలు నమ్మడంతో వచ్చిన స్పందన ఇది. వరద బాధితులకు గతంలో ఎన్నడూ చేయని సాయం చేశాం. ప్యాకేజీ ప్రకటించాం' అని చంద్రబాబు వివరించారు.

# పదవి విరమణ పొందుచున్న జిఎం (సిపిపి) జక్కం రమేశ్ కి సన్మానం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 19,** సింగరేణిలో సుదీర్ఘ కాలం పని చేసిన కార్పొరేట్ జిఎం (సిపిపి) జక్కం రమేశ్ ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మణుగూరు ఏరియాకు విచ్చేసిన వీరికి బుధవారం బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందు క్లబ్ నందు జక్కం రమేశ్ మరియు వారి సతీమణి జక్కం వాణి రమేశ్ కి, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా ఘన సన్మానం చేశారు.



ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... 1983లో ఆగష్టు నెలలో ఎంజిగా సింగరేణిలో చేరి గొల్లేటి నుండి కార్పొరేట్ ఆఫీస్ వరకు వివిధ ఏరియాలలో అనేక హోదాల్లో విధులు నిర్వర్తించి ఎంతో సమర్ధవంతమైన అధికారిగా పేరుపొందిన జి.ఎం 2019 సెప్టెంబర్ నెలలో మణుగూరు ఏరియా బాధ్యతలు స్వీకరించింది మొదలు ప్రకృత్తిపరంగా ఎంతో అవరోధాలు ఎదురైనప్పటికి తమకున్న మేధా శక్తితో అపార అనుభవంతో నిర్దిష్ట ప్రణాళికలతో నిర్ణీత బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో, బొగ్గు రవాణాలో మణుగూరు ఏరియా అనేక అవార్డులు సాధించినందుకు గాను దిశానిర్దేశం చేస్తూ మన ఏరియా సింగరేణి మొత్తంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చారు అలాగే కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉద్యోగుల కోసం సీ ఈ ఆర్ క్లబ్ మరియు యెల్లందు క్లబ్ లో సింథెటిక్ శటిల్ కోర్ట్, డా బిఆర్ అంబేద్కర్ పార్క్ లో ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్ ను అన్నీ హంగులతో ఏసిగా మార్చడం, వినాయక మండపంలో గ్రీన్ రూమ్స్ ఏర్పాటు, సంత చుట్టూ ప్రక్కల ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వంటి సౌకర్యాలను కల్పించారు. అలాగే వారి నిర్దేశకంత్వం లో భద్రాద్రి స్టేడియం నందు కంపెనీ మరియు కోల్ ఇండియా స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించారు. సింగరేణి సంస్థలో విభిన్న హోదాలలో పని చేసి సంస్థకు వీరి సేవలు ఎంతగానో ఉపయోగ పడినాయని కొనియాడారు. వీరి సర్వీసులో ఉద్యోగుల, అధికారుల, యాజమాన్య మన్ననలు పొందారన్నారు. రిటైర్మెంట్ తర్వాత శేష జీవితాన్ని సుఖసంతోషాలతో పాటు గడపాలన్నారు.

ఈ సన్మాన కార్యక్రమంలో ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు, సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ , ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్ గారు, ప్రాజెక్ట్ అధికారి మణుగూరు ఓసీ శ్రీనివాస దారి , ఏఎస్ఓ వెంకట్ రామారావు , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ , డిజిఎం( కేసిహెచ్పీ) మధన్ నాయక్, ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన నమిల కేదారి గౌడ్



**సి కే న్యూస్ రాజాపేట (మహమ్మద్ జహంగీర్ ) 19 సెప్టెంబర్ :** రాజాపేట గ్రామంలో మరణించిన పోలోజు సిద్ధిరాములు కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు దశరథ, రమేష్ గౌడ్,అవినాష్, నాని, ప్రశాంత్, మహేష్, కరుణాకర్, చింటూ, భాస్కర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ఆలేరు బాల,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు....



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 19:**68వ పాఠశాలల క్రీడల్లో భాగంగా ఆలేరు మండల స్థాయి క్రీడల పోటీల కొరకు క్రీడా మైదానాన్ని బాల,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి,మంజుల గురువారం నాడు పరిశీలించారు.వారి వెంట వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య,గడసంతల మధుసూదన్,మాదాని జోసెఫ్,గడసంతల భాస్కర్,కవిత,నాగలక్ష్మి,శివ సందీప్ రాము భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జనగాం జిల్లా ఇన్చార్జిగా పోరెడ్డి శ్రీను ఎన్నిక...





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 19:**మున్నూరు కాపు జనగాం జిల్లా ఇన్చార్జిగా పోరెడ్డి శ్రీను ఎంపికయ్యారు.గురువారం నాడు కన్వీనర్ అపెక్స్ కౌన్సిల్ పుటం పురుషోత్తమరావు నియామక పత్రాన్నిఅందజేశారు..ఈ సందర్భంగా జనగాం జిల్లా ఇన్చార్జి పోరెడ్డి శ్రీను మాట్లాడుతూ...ఇన్చార్జిగా బాధ్యతలు అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదలు తెలుపుతూ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.వారి వెంట జోగు రామన్న,వి.ప్రకాష్, విట్టల్, మీసాల చెంద్రయ్య, ఆర్.వి.మహేందర్,గుజ్జ రమేష్,కడారు రమేష్,తోట సత్యం,వేల్పుల శ్రీనివాస్,పర్వతం సతీష్,విష్ణు,జగతి తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

సాధారణ ప్రసవాల పట్ల ప్రోత్సాహించాలి.....జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 19:**సాధారణ ప్రసవాల పట్ల ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే వైద్యాధికారులకు సూచించారు.గురువారం నాడు జిల్లా కలెక్టర్ బొమ్మలరామారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పేషంట్లకు అందుతున్న వైద్య సేవలను, మందుల స్టాక్ వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అందుకోసం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ఇంటింటి జర సర్వే చేపట్టాలని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుమలతకు సూచించారు.అనంతరం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రైతు రుణమాఫీ వివరాలను పరిహోలించారు.వెంట తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఉన్నారు.



## యాదగిరిగుట్ట బీఆర్ఎస్ నాయకుల ముందస్తుఅరెస్ట్

**సి కె న్యూస్ యాదగిరిగుట్ట( మధు ) సెప్టెంబర్ 19 :**రైతుల రుణమాఫీ కానీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ఈరోజు ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్టలో టిఆర్ఎస్ నాయకులను మరియు కార్యకర్తలను, యాదగిరిగుట్ట పోలీస్ వారు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య గారు, టౌన్ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి గారు,మండల సీనియర్ నాయకులు గడ్డం చంద్రం గారు, మండల నాయకులు ర్యాకల రాజుగారు, బండి వాసు గారు, దండ బోయిన వీరేష్ గారు, శ్రీనివాస్ యాదాద్రి, తదితరులను, అరెస్టు చేయడం జరిగింది.



## సంక్షేమ మండలి బోర్డు ను ప్రక్షాళన చెయ్యాలి.

తెలంగాణ బిల్డింగ్, కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్ డిమాండ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 19,**

పోరాడి సాధించుకున్న తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ను ప్రక్షాళన చేయాలని తెలంగాణా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు గురువారం ఉదయం శేషగిరి భవన్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేర్పుల మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం లొ అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ సంక్షేమ మండలి నీ కార్మిక సంఘాల ప్రతిధుల తో పాలక మండలి నీ నియమించాలని సంక్షేమ పథకాలను ప్రయివేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లకు దారాదత్తం చేసే ఆలోచన విరమించుకోవాలని అయన కోరారు సంక్షేమ పథకాలకు కార్మిక సంఘాల లెటర్ హెడ్ తోనే చెయ్యాలని సహజ మరణానికి 5లక్ష లకు, యాక్షడెంట్ ఇన్సూరెన్స్ 10 లక్షలు, పెంచాలని వివాహా ప్రసూతి సహాయం లక్ష కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశం లొ ఏఐటీయూసీ జిల్లా గౌరవధ్యక్షుడు ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రం లో కార్మికుల కుటుంబాలు ఆరోగ్యం పరిరక్షణ కోసం ఈ ఎస్ ఐ హాస్పిటల్ కొత్తగూడెం లో 100 పడకలు తో ఏర్పాటు చెయ్యాలి అని, లేబర్ అడ్డల వద్ద కార్మికులకు సెల్టర్ లు మరుగు దొడ్లు ఏర్పాటు చెయ్యాలి అని, కొత్తగూడెం లో డీసీల్ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలి అని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జామాలయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ భవన నిర్మాణకార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు నాయకులూ సీతారాములు కృష్ణ సురేందర్ రెడ్డి నరసింహారావు చిన్నా మల్లేష్ సత్యనారాయణ తదితులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి.

- పట్టణ ఎస్సై విజయలక్ష్మి.
- సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సాగిన మహిళా సంఘం ర్యాలీ.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 19,** మహిళల కోసం ఏర్పడ్డ చట్టాలను అధ్యయనం చేసి సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ఎస్సై విజయలక్ష్మి కోరారు. ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభ సందర్భంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ప్రదర్శన ర్యాలీని ఎస్సై విజయలక్ష్మి ప్రారంభించగా ర్యాలీ అగ్రభాగాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ తో పాటు జిల్లా ప్రధాన నాయకత్వం నిలిచిన ఈ ర్యాలీ ని ప్రారంభిస్తూ పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం నినదించటం అభినందనీయ మని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిట్లో సమానంగా నిలుస్తున్నారని అదే ఈ దేశ అభివృద్ధికి మూలమని అభిప్రాయపడ్డారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖలో అనేక విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ లతో పాటు సఖి సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల రక్షణ కోసం 24 గంటల పాటు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీలో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రేలా నృత్యంతో పాటు కోలాటాలు నిర్వహిస్తూ హక్కుల కోసం నినదిస్తూ పట్టణంలో పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సభను నిర్వహించారు.

## పేద విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ చేయూత



**సి కే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) సెప్టెంబర్ 19:**ఈరోజు మోటకొండూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో(హాస్టల్) విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ద్వారా పంపించిన బెడ్ల పంపిణీలి కార్యక్రమం ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం గౌడ్, మాజీ జడ్పిటిసి గంగాపురం మల్లేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్ గారుల చేతుల మీదుగా పంపిని చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ %వీూజ% బాల్ద రామకృష్ణ, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్ ,ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య,కొల్లూరు యాదగిరి, లోడే మల్లేష్, భూమండ్ల ఇస్తారి, బాల్ద శ్రీశైలం, వడ్డే బోయిన జహంగీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, ప్రతి కంఠం గౌతం రాజ్, పేరబోయిన కార్తీక్, గవ్వల సిద్ధులు,బాల్ద సిద్ధులు, భూమండ్ల ఉమేష్, బోళ్ల నరసింహ, జివిలికపల్లి నరసింహ, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య ను దర్శించుకున్న త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్.

రామన్న వెంకన్న మహా పాదయాత్రను ప్రారంభించిన డైరెక్టర్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 19,** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని త్రివేణి - కృష్ణవేణి విద్య సంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భద్రాచలం రామయ్య దగ్గర నుండి వెంకటాచలం వరకు జరిగే రామన్న వెంకన్న మహా పాదయాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నుంచి వెంకటచలం వరకు ఈ పాదయాత్ర సాగుతుందని తెలిపారు. 2004వ సంవత్సరం నుంచి పాదయాత్ర చేస్తున్నామని ఇప్పటి వరకు ఆరుసార్లు పూర్తి చేసి ఏడవ సారి కూడా పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. అందరూ బాగుండాలి అందులో మేముండాలి అనే ఆలోచనతో మేము ఈ పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. ఈ పాదయాత్రలో త్రివేణి కృష్ణవేణి కుటుంబ సభ్యులు, సిబ్బంది, శ్రేయోభిలాషు లు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు.

## తల్లాడ ఈదుళ్లచెరువులో కొలతలను ప్రారంభించిన హైడ్రా అధికారులు..





**తల్లాడ సెప్టెంబర్ 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** ఖమ్మంజిల్లా తల్లాడలో ఉన్న ఈదుళ్ల చెరువులో హైడ్రా జిల్లా ఉన్నతాధికారులు గురువారం కొలతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి ధర్మారావు ఆధ్వర్యంలో కొలతలను ప్రారంభించారు. చెరువు ఆక్రమణలో ఉందనే ఫిర్యాదులు అందటంతో అధికారులు పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా చెరువు పక్కన ఉన్న వాటిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా అధికారి ఈ చెరువు గురించి మండల అధికారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. చెరువు చుట్టుపక్కల నీరు ఉండటంతో కొలతలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. చెరువు చుట్టూ సరిహద్దు రాళ్లు కనపడాలంటే సమయం పట్టి అవకాశం ఉందని అధికారి తెలిపారు. ఆయన వెంట మండల సర్వేయర్ భరత్, ఆర్ ఐ భాస్కర్, ఎన్ఎస్పి ఏఈ శ్రీనివాసరావు, ఐబీ డీఈ శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు. అకస్మాత్తుగా హైడ్రాధికారులు తల్లాడకు రావడంతో చెరువు చుట్టుపక్కల వారిలో టెన్షన్ ప్రారంభమైంది.

## మణుగూరు ఏరియా లో పర్యటించిన డిఎంఎస్ (ఎలెక్ట్రికల్) ఆనంద్ వెల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 19,**
కేంద్ర ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి శాఖకు చెందిన సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలెక్ట్రికల్) డిఎంఎస్ ఆనంద్ వెల్ గురువారం మణుగూరు ఏరియా లో పర్యటించి 132 కేవి సబ్ స్టేషన్ నూ సంబందిత అధికారులతో పరిశీలించారు.
ఈ సందర్భంగా డిఎంఎస్ (ఎలెక్ట్రికల్) ఆనంద్ వెల్ మాట్లాడుతూ.. తగు జాగ్రత్తలతో వినియోగించుకొంటే విద్యుత్ ఎంతగా ఉపయోగపడుతుందో... ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన అంతగా ప్రమాదానికి దారి తీస్తుంది. సబ్ స్టేషన్ లలో గాని, గనులలో గాని ఎలెక్ట్రికల్ ఎక్విప్మెంట్ మీద పని చేసేటప్పుడు ముందున్న మెయిన్ కంట్రోల్ స్విచ్ ను తప్పనిసరిగా బంద్ చేసి ఇసొలేటర్ ఓపెన్ చెయ్యాలి. ఎర్త్ స్విచ్ క్లోజ్ చేసి లోటో బోర్డు ను మెయిన్ స్విచ్ కు లాక్ చెయ్యాలి , లాక్ చేసిన పిదపనే ఎలక్ట్రీషియన్లు పని ప్రారంభించాలి. దీని ద్వారా లోటో బోర్డు ను చూసి ఇతరులేవ్వరు స్వీచ్ ఆన్ చెయ్యరు కాబట్టి లైన్ మీద పని చేసే వారికి ఎలాంటి ప్రమాదం ఉండదు. విద్యుత్ వల్ల కలిగే ముప్పు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్మికులు చేసే ప్రతి చిన్న పనిలోనూ సేఫ్టీ బెల్ట్, ఇతర రక్షణ పరికరాలు తప్పనిసరిగా ధరించేలా సంబందిత అధికారుల ఆజమాయిషీ నిరంతరం కొనసాగాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ%శీ% మరియు కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ బడుతున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా మణుగూరు ఏరియాలోని అన్నీ సబ్ స్టేషన్ లలో పరిశుభ్రత చేయుటకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచనలు చేశారు.
ఈ కార్యక్రమ%శీ%లో ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి వెంకట రామ రావు, ఎస్ఈ(ఈ,ఎం) ఎన్ మధుసూదన్, డివై.ఎస్ఈ (ఈ%ఢ%ఎం) ఎస్ శోబన్ బాబు, ఈఈ(ఎలెక్ట్రికల్) ఈ. విజయ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలు విడుదల చేయాలని డీఈకి కాంగ్రెస్ నాయకులు వినతి..



**తల్లాడ సెప్టెంబర్ 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** : సాగర్ జలాలను తక్షణమే విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఐబి డిఈ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన వరి ప్రస్తుతం పొట్ట దశలో ఉందని, సాగునీరు లేక ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. వరితోపాటు మిర్చి, పత్తి, ఇతర పంటలను సాగు చేసిన రైతులకు నీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయని, వెంటనే విడుదల చేయాలని కోరారు. స్పందించిన డిఈ కాలువ తెగిపోవడం వల్ల సాగర జలాలు ఆలస్యం అవుతుందని, ప్రస్తుతం మరమ్మతులు కొనసాగుతున్నాయని తెలిపారు. అతి త్వరలోనే సాగర్ జలాలను విడుదల చేస్తామని, రైతులు ఆందోళనకు గురికావద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, అయినాల నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 28 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి.

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 19,**సెప్టెంబర్ 28న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలు లో ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయ వాదులతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారుల కు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీ పడటం వలన కక్షిదారుల కు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించు కొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సంఖ్య లో కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఇన్సూరెన్స్ కంపెనీ కి సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, ఎస్.వి.రామారావు, జి. రామచంద్ర రెడ్డి, అనుబ్రోలు రాంప్రసాదరావు, భాగం మాధవరావు, ఆర్. విజయ్ కుమార్, మెండు రాజమల్లు పి.నాగేశ్వరరావు, చిరంజీవి రావు, బి.దేవదాస్ అంబటి రమేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ (డయాబెటిస్) నిర్ధారణ పరీక్షలు.



**తల్లాడ సెప్టెంబర్ 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడలయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మల్లారం బస్ స్టేషన్ బజారులో ఉచితంగా షుగర్ నిర్ధారణ పరీక్షలు 65 మంది వ్యక్తులకు చేయగా వారిలో ఇద్దరికి షుగర్ ఉందని నిర్ధారణ కావడంతో గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి చెక్ చేయించుకుని మందులు వాడవల్సిందిగా తెలియజేసారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి విలేజ్ లోని షుగర్ అనే మహమ్మారికి బాధ పడుతున్నారు వారందరికీ లయన్స్ క్లబ్ ద్వారా నిర్ధారణ పరీక్షలు చేసి మందులు వాడవల్సిందిగా తెలియజేసారు . ఈ కార్యక్రమంలో డిసి పులబాల వెంకటేశ్వర్లు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, గాదె నరసింహారావు (చేపలు) మూలగుండ్ల నాగేశ్వరరావు,గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.

## యాదాద్రి లో స్వామివారికి నిత్య పూజలు. స్వామివారి నిత్య రాబడి. రూ.12.81 లక్షలు.



**సి కే న్యూస్ యాదగిరిగుట్ట, (మధు ) సెప్టెంబర్ 19**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి యాదాద్రి క్షేత్రంలో ఆలయంలో జరిగిన నిత్య పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారినిదర్శించుకున్నారు. గురువారం తెల్లవారుజామున ఆలయంలో సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించిన ఆలయ అర్చకులు. అభిషేకం అర్చన అనంతరం భక్తులకు సర్వదర్శనాలు కల్పించారు. స్వామివారి దర్శనం తో పాటు ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన , ప్రకార మండపంలో సుదర్శన నరసింహ హెూమం, వేద ఆశీర్వచనంలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.సాయంత్రం జరిగే స్వామి అమ్మవార్ల వెండి జోడు సేవలను ఊరేగించారు. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి నిత్య రాబడి లో భాగంగా గురువారం రోజున, ఆదాయం రూ.12,81,890, వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధానార్చకులు లక్ష్మణాచార్యులు, సంపత్ కుమార్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఆటో యూనియన్ అధ్యక్షుడు గుండు సాయిలు గౌడ్



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 19 సీకే న్యూస్ మధు:**యాదగిరిగుట్ట ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కొండపైకి నడుచు ఆటో యూనియన్ ఐ ఎన్ టి యు సి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేసిన ప్రభుత్వ విప్ భీర్ల ఐలయ్య ఆటో యూనియన్ జేఏసీఅధ్యక్షులుగా గుండు సాయిలు గౌడ్ ని నియమించారు ఉపాధ్యక్షులుగా గడ్డమీది దేవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా గుండు సంతోష్ గౌడ్ ఆర్గనైజర్ గా గోరక నవీన్ ముదిరాజ్ కార్యదర్శిగా ఏశమైన నాగరాజు యాదవ్ కోశాధికారిగా బాకీ మొగులయ్య సహాయ కోశాధికారిగా కంసాని శ్రీహరి సలహాదారుడిగా తుమ్మల ఇస్తారి ని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్లా ఐలయ్య చేతులమీదుగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు గుండు నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరగడం జరిగింది

## మహిళా కానిస్టేబుల్ మృతి పట్ల సంతాపం తెలిపిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు

● రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు.



**సీకే న్యూస్ :** మండలం యాపర్ల గ్రామానికి చెందిన శ్రావణి అనే మహిళ కానిస్టేబుల్ ప్రమాదవశాత్తు కారు లారీ ఢీకొని చనిపోయిన విషయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గారు ఈరోజు యాపర్ల గ్రామానికి వెళ్లి శ్రావణి భౌతిక కాయం పై పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రమ్ గౌడ్ పెద్దమందడి రాజు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరాలు ఉన్నారు.

## చేగుంట వ్యవసాయ అధికారులు సన్మానించన చేగుంట ఫర్టిలైజర్ యూనియన్





**సెప్టెంబర్ 20 చేగుంట (సీ కే )**చేగుంట మండల పట్టణ కేంద్రంలో గురువారం 19.09.2024 నాడు చేగుంట మండల వ్యవసాయ అధికారులు బదిలీపై వెళ్లడంతో ఏఈవో ప్రవీణ్ భువనేశ్వరి లకు మరియు చేగుంట మండలనికి విచ్చేసిన వ్యవసాయ అధికారులు .రేణుక కళ్యాణి లకు.చేగుంట మండల్ వ్యవసాయ అధికారి ఏవో హరి ప్రసాద్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన వారికి మరియు బదిలీపై వచ్చిన వారికి చేగుంట మండల్ ఫర్టిలైజర్ అసోసియేషన్ వారు శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు. తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ ఫర్టిలైజర్ అసోసియేషన్. సభ్యులు. చేగుంట మండల వ్యవసాయ అధికారులు. పాల్గొన్నారు.

## కుర్ర వెంకటేశం కుటుంబానికి సహాయం అందించిన అయిత పరంజ్యోతి



**సెప్టెంబర్ 20 చేగుంట (సి కె)** చేగుంట మండల కేంద్రానికి చెందిన కుర్ర వెంకటేశం మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు వాసవి క్లబ్ మాజీ జోన్ చైర్మన్ అయిత పరంజ్యోతి అన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, ఎరుకల లక్ష్మీనారాయణ ఎర్ర దశరథం రాయిశెట్టి రాములు తదితరులు పాల్గొన్నారు.


## పేద విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ చేయూత



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు) సెప్టెంబర్ 19:**యాదగిగుట్ట పట్టణంలోని బాలికల వసతి గృహంలో,ఆలేరు పట్టణంలోని ఎస్సి బాలికల పాటశాల లో, విద్యార్థినిలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య సహకారంతో బీర్ల ఫౌండేషన్ ద్వారా బెడ్స్ ని పంపిణీ చేశారు...
ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారికి.బీర్ల ఫౌండేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వరద బాధితులకు సింగరేణి ఉద్యోగుల సాయం.

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రూ.10.25 కోట్ల చెక్కు అందజేత.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో అందజేసిన సింగరేణి సీఎండీ, గుర్తింపు , ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబరు 19,**
తెలంగాణ వరద బాధితుల కోసం సింగరేణి కాలరీస్ అధికారులు, ఉద్యోగులు తమ ఒకరోజు బేసిక్ జీతం 10.25 కోట్ల ను విరాళంగా ప్రకటించారు. ఈ చెక్కును గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్య మంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఎనర్జీ సెక్రటరీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, లక్ష్మీపతి గౌడ్ తదితరులు అందజేశారు.

వరద తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఈ వితరణ ప్రకటించామని, గతంలో కూడా పలు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విరాళాలు అందజేశామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారులు తమ ఒకరోజు బేసిక్ వేతనాన్ని వరద బాధితుల కోసం విరాళంగా అందజేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ అభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కె.రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ నర్సింహులు, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి ఎం. సుభాని, జీఎం(పర్సనల్) కవితా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఖిల్లాను సందర్శించిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి...





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 19:**యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నటువంటి భువనగిరి కిల్లాను తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ ప్రకాశ్ రెడ్డి ఐపీఎస్ గురువారం నాడు సందర్శించినారు.వీరితోపాటు ఎం ఉపేందర్రెడ్డి జనరల్ మేనేజర్,ఎల్ అండ్ టి ప్రాజెక్టు పిడిఎం సుమతి రోపు వే యొక్క టెక్నికల్ టీం,జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. బోనగిరి జిల్లాలో రోప్ వే నిర్మాణానికి సంబంధించి రైతులతో కూడా మాట్లాడినారు.చిన్నచిన్న మార్పులు అలైన్మెంట్లో ఉన్నట్లుగా గుర్తించి లైన్ అలైన్మెంట్ కూడా నిర్ధారించి సర్వే చేయించినారు. సర్వేలో వచ్చిన తుది నివేదికని అనుసరించి రైతులతో పూర్తిగా మాట్లాడి వారికి తగిన పరిష్కారం కూడా చూపిస్తానని మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేసినారు.తదుపరి జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి వారి సిబ్బంది టీఎం జిల్లా యువజన మరియు క్రీడల అధికారి అధికారి జిల్లా కలెక్టర్ ని కూడా కలిసి ఇట్టి విషయాన్ని తెలియజేసినారు.జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేసినారు.సాధ్యమైనంత త్వరలో నిర్మాణం పనులు కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరుగుతుందని,త్వరలో నిర్మాణ పనులు చేపడతామని జనరల్ మేనేజర్ తెలియజేసినారు.



# బీఆర్ఎస్ 53 శాతం ఇండ్లకు మంచినీరు ఇవ్వలేదు

- మిషన్ భగీరథలో భారీ అవినీతి
- వాస్తవాలు ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి మంచినీరు ఇస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**వరంగల్ ( సీ కే )** గత ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేసుకున్న మిషన్ భగీరథలో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని, 46 వేల కోట్ల రూపాయల ఈ ప్రాజెక్టులో 15 వేల నుండి 20 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ భగీరథపై సర్వే నిర్వహించగా 53 శాతం ఇండ్లకు మంచినీరు అందడం లేదని భయంకరమైన విషయాలు వెలుగు చూసాయని వెల్లడించారు.

గురువారం నాడు వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహా, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రాంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రజలకోసం చేసినట్టుగా లేదని, వారి జేబులు నింపుకోవడానికి చేసినట్టుగా ఉందని విమర్శించారు.

వాస్తవాలను ప్రజలకు తెలియజేసి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని ప్రకటించారు. గత పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయానికి బడ్జెట్ లో రూ.72 వేల కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానిది. 27 రోజుల్లో 23 లక్షల మందికి రూ. 18 వేల కోట్ల రైతు రుణాలను రద్దు చేశామని సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ ప్రయోజనం అందలేదని వీలైనంత త్వరలో వాటిని పరిష్కరించి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి రైతన్నకు రుణమాఫీ చేస్తామని, అన్న మాట ప్రకారం 31 వేల కోట్ల రూపాయలకి ఇంకా కావాలంటే రెండు మూడు వందల కోట్లు ఎక్కువైనా పర్వాలేదు అర్హులైన ప్రతి రైతన్నకి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేసి తీరుతుంది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు వేరు వేరుగా అందించబోతున్నామని ప్రకటించారు. మరి కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయబోతున్నామని ప్రకటించారు. ఈ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు.

ప్రాజెక్టుల పేరుతో మిషన్ భగీరథ పేరుతో వేల కోట్ల రూపాయలను కాజేసిన గత ప్రభుత్వ పెద్దలు తమ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి ప్రతి దానిని రాద్ధాంతం చేయడం అలవాటు చేసుకున్నారని దుయ్యబట్టారు. వారి పాలనలో అవినీతి అక్రమాలు జరిగినట్టుగానే ఇప్పుడు కూడా జరుగుతున్నాయనే భ్రమలో బీఆర్ఎస్ నాయకులు జీవిస్తున్నారని ఎద్దేవా విమర్శించారు.

## గొల్లగూడెంలో అక్రమంగా ఇసుక దందా..

- ముడుపులు తీసుకొని వదిలేస్తున్న అధికారులు.. ?



**తల్లాడ సెప్టెంబర్ 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఉన్న కట్టలేరు వాగులో ఇసుక దందా భారీగా కొనసాగుతుంది. వాగులో ఉన్న ఇసుకను ట్రాక్టర్ల ద్వారా రేయింబవళ్ళు తరలిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వాగులో భారీగా ఇసుక రావటంతో ఇదే అదునుగా భావించిన కొంతమంది ఆ ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లి సొమ్ము తీసుకుంటున్నారు. ఈ ట్రాక్టర్లలో పలువురు అధికారుల అండదండలతోనే కొనసాగుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ల యజమానుల దగ్గర ముడుపులు తీసుకొని చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం ఉదయం కూడా ట్రాక్టర్లు ఇసుకను తరలించారని ప్రజలు తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆదాయం భారీగా కొంతమంది వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నాప్పటికీ మండల అధికారులు, పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ వాగులో ఉన్న ఇసుకను భారీగా తరలిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఈ చెరువుపై ఇసుక అక్రమంగా తరలకుండా పటిష్టమైన బందోబస్తు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ప్రజలు తెలుపుతున్నారు.

## ఇబ్రహీంపూర్ లో వినాయక నిమజ్జనంలో అపశృతి యువకుడు మృతి





**సెప్టెంబర్ 20 ( సీ కే ) చేగుంట :**చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన సుగుణ, బిక్షపతి దంపతుల ఏకైక కుమారుడు మైసన్నగారి నవీన్ (26) సంవత్సరాలు చదువు డిగ్రీ పూర్తి చేసి ప్రవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగింస్తునాడు బుధవారం రాత్రి నిమజ్జనం సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర గణపయ్యను నిమజ్జనంలో నేడు గురువారం మధ్యాహ్నం 2గంటలకు నిమజ్జనం అనంతరం స్నానం చేయడానికి చెరువులోకి వెళ్లిన నవీన్ నీటి లో మునిగి గల్లంతయ్యాడు. అక్కడ ఉన్నవారు తను ఇంకా బయటికి రాకపోవడం లేదు అని అనుమానం వచ్చి చేగుంట పోలీసులకు సమాచారం అందించగా చేగుంట పోలీస్ ఆధ్వర్యంలో గాలింపు చేపట్టగా శవమై కనిపించాడు, గ్రామంలో పండుగ సందర్భంగా విషాద ఛాయలు అలువుకున్నాయి , తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ములుగు జిల్లా రథ సారధి పైడాకుల అశోక్ అన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు..

"కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు."



**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు యంగ్ డైనమిక్ లీడర్ శ్రీ పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి జిల్లా మండల నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.కష్టసుఖాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ మంత్రి సీతక్క వెంట నడుస్తూ కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజలకు సేవ చేస్తున్న మనసున్న నాయకుడు పైడాకుల అశోక్ అన్నారు..

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పుట్టినరోజు సందర్భంగా ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులతో మండలం లోని కస్తూరిబా వృద్ధాశ్రమానికి వెళ్లి క్వింటా బియ్యం మరియు పండ్లను వృద్దులకు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వహాస్పిటల్ కి వెళ్లి అనారోగ్యం తో ఉన్నవారిని పరామర్శించి వారికీ పండ్లు, బ్రేడ్స్ పంపిణీ చేయటం జరిగింది..

ఈ కార్యక్రమం లో మండలం లోని జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు





మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

### వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది. క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

### ఔషధ పరిశోధన వేగవంతం

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

### టెలీ హెల్త్

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

### నిర్వహణ సులభతరం

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

### వైద్య విద్య కొత్త పుంతలు

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి. ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**


**వైద్యుల పని సులభతరం**


**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**

**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# కాంగ్రెస్, బీజేపీలకు సవాల్ గా హర్యానా

కిందటిసారి 2019 అక్టోబరులో హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతటి మెజారిటీ రాలేదు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 40 గెలుచుకుంది. దుష్యంత్ చౌతాలా నాయకత్వంలోని జన్నాయక్ జనతా పార్టీకి 10 సీట్లు లభించాయి. దీంతో బిజెపి, జన్నాయక్ జనతా పార్టీలు కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. మనోహర్‌లాల్ ఖట్టర్ తొలిసారి హర్యానా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అయితే బిజెపి, జెజెపి మధ్య విభేదాలు తలెత్తాయి. చాలా కాలం ఈ విభేదాలు నడిచాయి. అయితే చివరకు ఈ ఏడాది మార్చి నెలలో సంకీర్ణ ప్రభుత్వం పడిపోయింది. మనోహర్‌లాల్ ఖట్టర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. హర్యానా ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్న విషయాన్ని బిజెపి అధిష్టానం గుర్తించింది. రైతుల ఆందోళన, అగ్నిపథ్ పథకం, నిరుద్యోగం వంటి అంశాలతోపాటు పదేండ్ల పాలనపై సహజంగా ఉండే ప్రజావ్యతిరేకత బిజెపికి మైనస్‌గా మారాయి.హర్యానా అసెంబ్లీ ఎన్నికలు బిజెపికి సవాల్‌గా మారాయి. దాదాపు రెండేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన అగ్నిపథ్ పథకం, బిజెపికి మైనస్ పాయింట్‌గా మారనుంది. అగ్నిపథ్ మెరికల్లాంటి యువతకు సైన్యంలో కొలువులు కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. అయితే సైన్యంలో కొలువు అంటే ఓ ఇరవై ఏళ్లో లేదా పాతికేళ్లో అని అందరూ భావిస్తారు. కనీసం పదిహేనేళ్లు అయినా ఉంటుందని ఆశిస్తారు. అయితే అగ్నిపథ్ పథకంలో కేంద్రం ఇచ్చే ఉద్యోగం కేవలం నాలుగేళ్లే ఉంటుంది. పదిహేడు నుంచి ఇరవై ఒక్క ఏళ్ల మధ్య వయసులో ఉన్న యువకులు ఈ పథకానికి అర్హులు. విద్యార్హతలు కూడా పెద్దగా అవసరం లేదు. ఇంటర్మీడియట్ లేదా పదో తరగతి పాసయితే చాలు. అగ్నిపథ్‌కు ఎంపికైన వాళ్లను వాళ్లవాళ్ల అర్హతలను బట్టి ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఇలా ఎందులోనైనా భర్తీ చేస్తారు. సర్వీస్ కేవలం నాలుగేళ్లే అయినా వేతనం మాత్రం ఆకట్టుకునేలా ఉంటుంది. మొదటి ఏడాది నెలకు ముప్పయి వేలు ఇస్తారు. రెండో ఏడాది ముప్పయి మూడు వేలు ఇస్తారు. మూడో ఏడాది అయితే ముప్పయి ఆరు వేల అయిదు వందల వేతనం ఉంటుంది. ఇక చివరగా నాలుగో ఏడాది నెలకు నలభై వేలు వేతనంగా ఇస్తారు.అగ్నిపథ్ పథకంలో భాగంగా సైన్యంలో కొలువులు చేసేవారిని అగ్నివీరులుగా పిలుస్తారు.నాలుగేళ్ల సర్వీస్‌కు కార్పస్ ఫండ్ కింద కొంత అమౌంట్ కూడా జమ చేస్తారు. అయితే నాలుగేళ్ల సర్వీసు పూర్తయిన తరువాత అగ్నివీరులు ఇంటికి పోవాల్సిందే. మరో ప్రత్యామ్నాయం లేదు. అయితే అగ్నివీరులు నిరుత్సాహపడకుండా వారికి భవిష్యత్తులో అనేక అవకాశాలు కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఆశ పెడుతున్నారు. ఇందు కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి హామీ లేకపోవడం విశేషం. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసిన అగ్నివీరులకు ఆ తరువాత ఎటువంటి పెన్షన్ సౌకర్యం ఉండదు. అంతిమంగా సైన్యంపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం ఉండదు. భారత సైన్యంపై సిబ్బంది వేతనం, పెన్షన్ భారాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా అగ్నిపథ్ పథకాన్ని రూపొందించింది కేంద్రం. హర్యానాలోని మెజారిటీ యువకులు స్కూల్ ఫైనల్ పాసవ్వగానే సైన్యంలోకి భర్తీ అవడానికి ప్రయత్నిస్తారు.ఇరవై ఏళ్ల సర్వీసు పూర్తయిన తరువాత అందరూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులులాగే పెన్షన్ సౌకర్యానికి అర్హులవుతారు. అయితే కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల కిందట ప్రారంభించిన అగ్నిపథ్ పథకంలో పెన్షన్ సౌకర్యం ఉండదు.అంతేకాదు నాలుగేళ్ల సర్వీసు తరువాత మళ్లీ కొత్తగా ఉద్యోగం వెతుక్కోవాల్సిందే. దీంతో బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై హర్యానా యువత ఆగ్రహంతో రగిలిపోతోంది. ప్రభుత్వంపై వ్యతిరేకతను తగ్గించేందుకు తొమ్మిదిన్నరేండ్లు ముఖ్యమంత్రిగా ఉన్న మనోహర్‌లాల్ ఖట్టర్‌ను తప్పించి ఇటీవల నాయబ్ సింగ్ సైనీని ముఖ్యమంత్రిని చేసింది. ఇదిలా ఉంటే ప్రజలను ఆకర్షించడమే పనిగా వరాలు ప్రకటించి కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో సక్సెస్ అయిన ఫార్ములానే హర్యానాలోనూ కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్నది.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులకు నెలకు రూ.6,000 పింఛను, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీలు ఇచ్చింది. బిజెపి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కలిసొస్తుందని కాంగ్రెస్ ఆశిస్తోంది. కాగా ఈసారి ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరిగే అవకాశాలున్నాయి. దాదాపుగా అన్ని సీట్లలో బిజెపి, కాంగ్రెస్, జెజెపి మధ్య తీవ్ర పోటీ ఉండే అవకాశాలున్నాయి. ఎన్ని మైనస్ పాయింట్లు ఉన్నా హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీకి ఉన్న క్లీన్ ఇమేజ్‌పైనే బిజెపి ప్రధానంగా ఆధారపడుతోంది. అంతేకాదు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండటం కూడా దానికి ప్లస్ పాయింట్‌గా మారింది. డబుల్ ఇంజన్ నినాదంతో దూసుకుపోవాలని బిజెపి భావిస్తోంది. అయితే బిజెపిపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం ఏమేరకు తగ్గుముఖం పడుతుందన్నది వేచి చూడాల్సిందే.

# సమంత-ఉర్ఫీజావేద్ మధ్య ఫ్రెండ్ షిప్!





ఉర్ఫీ జావేద్ పరిచయం అవసరం లేని పేరు. నటి కాకపోయినా అంతకు మించిన పాపులారిటీని సోషల్ మీడియాలో కలిగి ఉంది. వింతైన దుస్తుల్లో తానో బ్రాండ్ అని ప్రూవ్ చేసుకుంది. ఇదే అమ్మడికి నెట్టింట వివిపరీతమైన ఫాలోయింగ్ తెచ్చి పెట్టింది. అలాగని ఈ భామ ఓ(్రీలా సెల(బిటీల్లో ఫేమస్ కాలేదు. ఓ(్రీ నటుడు కాకపోయినా బాలీవుడ్ సెల(బిటీలందరితో మంచి స్నేహం ఉంది. మరి అలాంటి ఉర్ఫీతో సమంత స్నేహం చేస్తుందా? అంటే అవుననే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమంత తనకు మంచి ఫ్రెండ్ అంటూ ఉర్ఫీ విషయాన్ని రివీల్ చేసింది. ఫాలో కర్ లో యార్ షోలో ఈ విషయాన్ని చెప్పింది. %-%బాలీవుడ్ నుంచి నాకు ఎలాంటి స్నేహితులు లేరు. కానీ ఇటీవల సమంత వర్చువల్ స్నేహితురాలు అయింది. %శూశ్రీంశీ =ఘుం% - అల్లు వారి సంస్థ.. మొత్తం ప్లాన్ ఛేంజ్! ఇద్దరం ఇన్ స్టా గ్రామ్ స్నేహితులం. ఆమెకి నావీడియోలు నచ్చితే గనుక తన స్టోరీస్ లో అప్లోడ్ చేస్తుంది. దీని వెనుక మరో ఉద్దేశం ఉందని నేను అనుకోను. ఎందుకంటే ఆమె నాకు నిజమైన మద్దతు అందిస్తుంది. మొత్తానికి ఉర్ఫీజావేద్ కి సమంత రూపంలో మంచి స్నేహితురాలు దొరికిందనొచ్చు. ఉర్ఫీ క్రియేటివ్ డిజైనర్ దుస్తుల్లో ఎంతో ప్రత్యేకతని కలిగి ఉంది. కానీ బాలీవుడ్ నటీమణులు ఎవరూ ఆమెకు ఇంతవరకూ మద్దతివ్వలేదు. తొలిసారి సమంత ఆమె ప్రతిభను గుర్తించి తన ఖాతాల్లో పోస్ట్ చేయడం ద్వారా మరింత ఐడెంటిటీ దక్కింది. ఆరకంగా ఉర్ఫీ జావేద్ కి అమ్మడు చాలా పెద్ద సహాయం చేసినట్లే. అంతే మంచి హృదయంతో ఉర్ఫీని సినిమాలకు కూడా ప్రమోట్ చేస్తే బాగుంటుందంటూ నెటి జనులు అభిప్రాయపడుతున్నారు.

రష్మిక మందన్న యొక్క అందమైన మ్యాగజైన్ ఫోటోలు



షార్వరి యొక్క అద్భుతమైన ఫ్యాషన్ చిత్రాలు



## పర్ఫెక్ట్ లిప్ లాక్.. పర్ఫెక్ట్ కపుల్.. మాల్తీ ఏంటి ఆ రియాక్షన్?



ఈ అందమైన జంట ఒకరికోసం ఒకరు.. ఒకరు లేని లోకంలో మరొకరు లేరు! అంతగా అన్యోన్య దాంపత్యంతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇంతకీ ఈ జంట ఎవరో చెప్పాల్సిన పని లేదు. ది గ్రేట్ ప్రియాంక చోప్రా- నిక్ జోనాస్ గురించే ఇదంతా. నిక్ ని భారతీయ వనిత పీసీ పెళ్లాడిన కొద్ది రోజులకే పాపులర్ అమెరికన్ పత్రిక ఈ జంటపై విషం కక్కింది. వీళ్ల మధ్య అన్యోన్యత లేదని, త్వరలోనే విడిపోతున్నారని కూడా రాసేసింది. అయితే ఈ కక్ష పూరిత కథనం ఎప్పటికీ నిజం కాదని నిరూపించింది ప్రియానిక్ జంట. ఆరేళ్లుగా వారి అన్యోన్యత, స్నేహం, అంతులేని ప్రేమ అభిమానులకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది. పీసీ ఎంతో స్వేచ్ఛగా జాయ్ ఫుల్ గా విదేశీ భర్తతో ముందుకు సాగుతోంది. %శూశ్రీంశీ =ఘుం% - సౌత్ సినీ పరిశ్రమ మొత్తం ఇప్పుడు ఇవే ప్రకంపనలా? ఇక మాల్తీ మేరీ రాకతో పీసీ-నిక్ జంట మరింత ఆనందంగా ఉన్నారు. మాల్తీని వదిలి క్షణమైనా ఉండదు ఈ జోడీ. కపుల్ గోల్స్ అన్న పదానికి నిదర్శనంగా నిలుస్తున్నారు. తాజాగా జోనాస్ బ్రదర్స్ ఈవెంట్లో మాల్తీ మేరీ సందడి చేసిన తీరు చూసాక ఈ విషయాన్ని మీరే చెబుతారు. మరోవైపు ఇదే వేదికపై ప్రియాంక చోప్రా- నిక్ జోనాస్ డీప్ లిప్ లాక్ అందరి దృష్టిని విపరీతంగా ఆకర్షించింది. మమ్మీ డాడీ అలా లిప్ లాక్ వేస్తుంటే కుమార్తె మాల్తీ మేరీ ఏం చేసిందో చూస్తున్నారు కదా! అలా తన కళ్లకు చేతులు అడ్డు పెట్టుకుని %--%నా కళ్లతో నేను చూడలేను ఈ రచ్చ%--% అన్నట్టుగానే కనిపిస్తోంది. ఈ ఫన్నీ ఇన్సిడెంట్ ని కెమెరా క్యాప్చుర్ చేసిన తీరుకు హ్యాట్సాఫ్ చెప్పాలి. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. %శూశ్రీంశీ =ఘుం% - తండేల్.. మళ్ళీ ప్లాన్ చేంజ్? పీసీ ఇన్ స్టాలో ఈవెంట్ నుంచి కొన్ని వీడియోలను కూడా షేర్ చేసింది. వాటికి ఒక అందమైన క్యాప్షన్ ఇచ్చింది. %--%సోమవారం రాత్రులు చాలా సరదాగా ఉండకూడదు%--% అంటూ కొంటెగా క్యాప్షన్ ఇచ్చింది. అంతేకాదు పీసీ తన గతంలోకి వెళ్లి సుదీర్ఘమైన నోట్ రాసింది. 24 ఏళ్ల క్రితం ఈ ఎరీనాలో మిస్ వరల్డ్ కిరీటాన్ని పొందాను. అప్పట్లో దీనిని మిలీనియం డోమ్ అని పిలిచేవారు. నేను నా చిన్నప్పటి 18 ఏళ్లను ఎప్పటికీ మరచిపోలేను. ఉత్సాహంగా, నాడీగా .. పోటీతత్వంతో నేను ఉత్తమంగా కనిపించడానికి ప్రయత్నిస్తున్నాను. 30 నవంబర్ 2000 నుండి నేను ఎప్పటికీ మరచిపోలేని జ్ఞాపకం.. అందమైన హేమంత్ త్రివేది డ్రెస్‌తో పెన్సిల్ హీల్స్‌పై బ్యాలెన్స్ చేస్తున్న అనుభూతి.. అది నా బాడీ టేప్ ఆన్‌లో ఉండదు. ఎందుకంటే నాకు చాలా చెమటలు పట్టాయి. అందుకే మీరు గూగుల్ లో ఫోటోలు వెతికితే నేను గెలిచిన తర్వాత, నేను కృతజ్ఞతతో నమస్తే చెబుతూ కనిపిస్తాను. కానీ నేను నిజంగా నా దుస్తులను జారకుండా ఆపడానికి తీవ్రంగా ప్రయత్నించాను. అప్పటికి నేను బ్రతికిపోయాను.. చివరికి అంతా బాగానే ముగిసింది.. అని తెలిపింది. %శూశ్రీంశీ =ఘుం% - వాళ్ళలా ఎదిగేదెలా? %ొ% నా భర్త , అతని సోదరులు, నా కుమార్తె, కుటుంబం, స్నేహితులతో కలిసి ఇక్కడకు తిరిగి రావడం చాలా పూర్తి వృత్తం.. జీవితం బాగుంది.. కృతజ్ఞత... అని కూడా పీసీ ఆనందం వ్యక్తం చేసింది. ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ పై ఇన్ స్టాలో అభిమానులు రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారు. %--%బేబీ మాల్టీని చూడు ఆమె సిగ్గుపడుతూ ఉంది .. అందంగా ఉంది ..%--% అంటూ పై ఫోటోని చూసిన అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు.